WANTED REPORTERS
మనం
కావలసిన జిల్లాలు
విశాఖపట్నం , విజయనగరం , శ్రీకాకుళం , అనకాపల్లి,
అల్లూరి సీతారామరాజు , మన్యం (పార్వతీపురం)
పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని
మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతోంది.
ఆసక్తి కలవారు సంప్రదించగలరు
విలేకరులు కావలెను
ఎం.వి.ఎస్.డి. తిలక్
సంప్రదించాల్సిన నెంబర్లు
94945 24365

మనం
ఉత్తరాంధ్ర జిల్లాలు
29-10-2025, బుధవారం

# ఈ 12 గంటలే కీలకం

## మరింత అప్రమత్తంగా ఉందాం : ఎంపీ భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్

**విశాఖపట్టణం, మనం ప్రతినిధి :** మొంథా తుపాను మంగళవారం సాయంత్రం 5.00 గంటల సమయానికి కాకినాడ తీరానికి 120 కి.మీ. దూరంలో ఉందని, రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో రాజోలు వద్ద తీరం దాటే అవకాశం ఉందని కోస్తాంధ్ర 9 జిల్లాల తుపాను ప్రత్యేకాధికారి, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ పేర్కొన్నారు. ఈ 12 గంటలు చాలా కీలకమని, మనమంతా మరింత అప్రమత్తంగా ఉందామని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు చాలా వరకు ఆస్తి, ప్రాణ నష్టం చేకూరకుండా సత్ఫలితాలను ఇచ్చాయని ఉద్ఘాటించారు. విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ లతో కలిసి కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మొంథా తుపాను తాజా వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న తొమ్మిది జిల్లాల్లో మొంథా ప్రభావం ఉంటుందని, ప్రధానంగా కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని చెప్పారు. 9 జిల్లాల్లో 554 క్యాంపులు ఏర్పాటు చేశామని, 31,600 మందిని తరలించామన్నారు. కోనసీమ జిల్లా వాసులు బైటకు రావద్దని హెచ్చరికలు చేస్తున్నామన్నారు. కొబ్బరి, పామ్ ట్రీలు విరిగిపడే ప్రమాదం ఉందని, కోనసీమలో పవర్ సప్లైకి విఘాతం కలిగే అవకాశం ఉందని అజయ్ జైన్ పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 18 వేల విద్యుత్ స్తంభాలను సిద్ధంగా ఉంచామని వివరించారు. కోనసీమ జిల్లా మామిడి కుదురులో చెట్టుపడి 48 ఏళ్ల మహిళ దురదృష్టవశాత్తు మృత్యువాత పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన మినహా



ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు. మరీ అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

### ప్రతి చోటా తక్షణ సహాయక బృందాలను అందుబాటులో ఉంచాం

27వ తేదీ ఉదయం నుంచి 28వ తేదీ ఉదయం 8.30 గంటల వరకు విశాఖపట్టణం జిల్లాలో 147 మి.మీ. వర్షపాతం నమోదైందని, 28వ తేదీ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు 1.3 సెం.మీ. వర్షపాతం నమోదైందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారంతో పోల్చితే మంగళవారం జిల్లాలో వర్షపాతం తగ్గిందని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, జీవీఎంసీ పరిధిలోని 10 జోన్లలో జోన్‌కు రెండేసి చొప్పున క్యూ.ఆర్.టి. బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎప్పటికప్పుడు చెట్ల కొమ్మలను, డ్రెయిన్లలో పూడికను తొలగిస్తున్నామని వివరించారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. ప్రస్తుతం 8 క్యాంపుల్లో 144 మంది పునరావాసం పొందారని వివరించారు. ములగాడ, సీతకొండ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయని, ఇతర చోట్ల రాళ్లు జారాయని పేర్కొన్నారు. మేఘాద్రి గెడ్డలో 6,000 క్యూసెక్కులు ఇన్ ఫ్లో, 7,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో ఉందని చెప్పారు. జిల్లాలోని 14 చెరువులు ప్రమాదరకర స్థితిలో ఉన్నాయని, ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు.

119 చెట్లు కూలిపోగా 60 తొలగించామన్నారు. 9 విద్యుత్ స్తంభాలు పడిపోగా ఏడింటిని పునరుద్ధరించామన్నారు. 16 యూజీడీ డ్రెయిన్లు పొంగిపొర్లగా మంగళవారం సాయంత్రం నాటికి తొమ్మిదింటిని సరి చేశామని, పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. 29 చోట్ల నీరు నిలిచిపోగా 22 చోట్ల పునరుద్దరణ చర్యలు చేపట్టామన్నారు. 8 గోడలు కూలిపోగా 4 చోట్ల చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా 35 ట్యాంకులను అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. 2 ఎన్డీఆర్ఎఫ్, 1 ఎస్టీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, వాటిలో 90 మంది సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ఏమైనా **(వార్త 8లో)**

# సిటీ సెంటర్ సందర్శించిన కలెక్టర్



**కార్పొరేషన్, మనం ప్రతినిధి :** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంద్ర ప్రసాద్ మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి సందర్శించారు. సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా తుఫాన్‌కు సంబంధించి చేపడుతున్న జాగ్రత్తలు, చర్యలను కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ ఉన్నతాధికారులందరూ **(వార్త 8లో)**

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక సిటీ, మనం ప్రతినిధి :** మొంథా' తుఫాన్ ఉగ్రరూపం దాల్చబోతున్నందున, రాబోయే 24 గంటలు అత్యంత కీలకమైనవిగా మారాయని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా **(వార్త 2లో)**

# నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమిలి, మనం ప్రతినిధి :** మొంథా తుపాను నేపథ్యంలో జీవీఎంసీ 8వ వార్డులోనూ, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అధికారులను అప్రమత్తం చేసి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రుషికొండ బీచ్ పరిసరాల్లో సముద్ర ఉధృతిని పరిశీలించి తుఫాను ప్రభావం తట్టుకునేలా సన్నద్ధం కావాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజల కోసం ఏర్పాటు చేసిన తుఫాను రక్షిత కేంద్రాల గురించి తెలుసుకున్నారు. ఈ కేంద్రాల్లో ఆహారం, మంచినీటి కొరత రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీతకొండ వద్ద విరిగి పడిన కొండ చరియలను పరిశీలించి, ప్రమాదాలకు ఆస్కారమున్న ప్రాంతాల్లో ప్రజల్ని అప్రమత్తం చేయాలని చెప్పారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి గోపి, దొరబాబు, మంగాదేవి అక్కరబోయిన రాంబాబు చెట్టుపల్లి సన్యాసిరావు పాసి త్రినాధ్, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుత రావు, నాగోతి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

**శిర్లపాలెంలో..**

ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామంలో తుఫాను ప్రభావంతో కోతకు గురైన కల్వర్టు పరిశీలించి.. వెంటనే చర్యలు చేపట్టాలని మండల అధికారులను ఆదేశించారు. ఎమ్మార్వో జి.శ్రీనుబాబు, ఎండీఓ జానకి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశమై ముంపునకు గురైన పొలాలను గుర్తించి.. వాటి జాబితాలను తయారు చేయాలని చెప్పారు. పొడుగు పాలెం గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పంట కాలువలు కల్వర్టులను పరిశీలించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తాతారాజు అప్పారావు, శిర్ల పాలెం సర్పంచ్ అప్పలనాయుడు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, ఎంపీటీసీ రెడ్డి బాబు, పార్టీ నాయకులు గంట్రెడ్డి సోమినాయుడు, స్వామి, శివాజీ, రేగాని ఆదినారాయణ, లక్ష్మణరావు, సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పాండ్రంగి బ్రిడ్జిని పరిశీలించిన గంటా**

పద్మనాభం మండలంలో పూర్తిగా కోతకు గురైన పాండ్రంగి బ్రిడ్జి ప్రాంతాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. పాండ్రంగి గ్రామ సచివాలయంలో ఎమ్మార్వో ఆనంద్, ఎండీఓ రూపేష్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశమై నదీ ప్రవాహ వేగాన్ని దృష్టిలో ఉంచుకొని.. ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తుపాను తీవ్రత వివరించి ప్రజల్ని అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో తుఫాను ప్రభావంతో దెబ్బ తిన్న పంట నష్టం అంచనా వేయడానికి జాబితా తయారు చేయాలని ఆదేశించారు. తుఫాను రక్షిత బృందాలను అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని, తుఫాను రక్షిత కేంద్రాల్లో ఆహార, మంచినీటి వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, నాయకులు చిక్కాల విజయ్ బాబు, కసిరెడ్డి దామోదర్ రావు, కాళ్ల నగేష్ కుమార్, కె. రామరాజు, అన్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో నుంచి బయటకు రావొద్దు



**మద్దిలపాలెం, మనం ప్రతినిధి :** ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు బీచ్ రోడ్ ప్రాంతాన్ని సందర్శించారు. తుఫాన్ కారణంగా సముద్ర తీర ప్రాంతంలో ఏర్పడిన గాలి, అలల ప్రభావాన్ని పరిశీలించిన సందర్భంగా ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అవసరం లేకుండా బీచ్ ప్రాంతానికి రావద్దు. ఇంట్లో సురక్షితంగా ఉండండి. ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే జిల్లా కలెక్టర్‌కి లేదా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వండి" అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులు, లైఫ్ గార్డులు ప్రజల రక్షణ చర్యలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు సకాలంలో ఆన్ అయ్యేలా చూసుకున్నారు. ఈ సందర్శనలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ బాబు, సిబోయసిస్ చైర్మన్ ఓ.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### .. అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి) శ్రీనివాసరావు తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో ఆయన మంగళవారం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన గాలులు, భారీ వర్షాలు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, అవసరం లేని బయటకు వెళ్లడాన్ని నివారించాన్నారు. పరిస్థితి చేయజారిపోకముందే నాయకులు అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సిద్ధంగా ఉండాలి. ప్రజల భద్రతే మన ప్రథమ కర్తవ్యం," అని ఆయన స్పష్టం చేశారు. తీరప్రాంతం, కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఇప్పటికే ప్రభుత్వం సురక్షిత వసతిగృహాలకు తరలించిందని, టీడీపీ మరియు కూటమి కార్యకర్తలు ఈ సహాయక చర్యల్లో ముందుండి సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే 48 గంటలపాటు కూడా ఇదే క్రమశిక్షణ, నిబద్ధత కొన సాగించాలి. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తోడుగా, అధికారులకు అందుబాటులో ఉండాలి అని పల్లా శ్రీనివాసరావు సూచించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని, ఆయనే స్వయంగా విభాగాల పనితీరును సమీక్షిస్తూ ప్రాణ, ఆస్తి రక్షణకు చర్యలు తీసుకుంటున్నారని పల్లా వివరించారు. నారా లోకేష్ గత రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కంట్రోల్ రూమ్‌లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ఫీల్డ్ స్థాయి సమస్యలను రియల్ టైమ్‌లో పరిష్కరిస్తున్నారు. ఆయన కృషి, నిబద్ధత అభినందనీయమైనవి అని ఆయన అన్నారు. ఈ అత్యవసర సమయంలో కూడా వైఎస్సార్సీపీ సోషల్ మీడియాలో పాత తుఫాన్ల (హుద్‌హుద్, టిట్లీ) చిత్రాలు, వీడియోలను ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాన్ని రేకెత్తించడం ఖండనీయమని పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. సహాయం చేయలేకపోతే కనీసం ప్రజల్లో భయం సృష్టించకండి. సామాజిక మాధ్యమాలను బాధ్యతగా వాడండి. మనమందరం ఐక్యంగా ఈ సవాళ్లను ఎదుర్కొని నిలబడతాం అని పల్లా అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, లోకేష్ పర్యవేక్షణ, ఆంధ్రప్రజల ధైర్యం కలిసి ఈ విపత్తును కూడా జయించగలవు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కష్టసమయంలో ప్రజల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వైఎస్సార్సీపీ పాత తుఫాన్ల ఫోటోలు, వీడియోలు ప్రచారం చేయడం చాలా బాధాకరం. ఇది ప్రజల్లో గందరగోళం, భయాందోళనలు సృష్టించడానికి చేసిన అప్రజాస్వామిక చర్య అని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఈ విపత్తు సమయంలో రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలి. సహాయం చేయలేకపోయినా, కనీసం అబద్ధపు ప్రచారాలతో భయం వ్యాప్తి చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

# రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది



**శ్రీకాకుళం, మనం ప్రతినిధి :** రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ఎవరు అధైర్య పడవద్దు అని ఆమదాలవలస ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా అధికారులు మరియు ఆమదాలవలస నియోజకవర్గ అధికారులతో తుఫాన్ తీవ్రతపై సమీక్షించారు. ప్రజలు,అధికారులు తుఫాన్ పట్ల అప్రమత్తం గా ఉండాలని తగు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు. నీట మునిగి నష్ట పోయిన పంట పొలాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందన్న ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుఫాన్ కోసం నియమించబడిన ప్రత్యేక అధికారి చక్రధర బాబుతో ఫోన్లో మాట్లాడారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో రైతన్నల సాగు చేస్తున్న వరి పంట కొంత శాతం మధ్యస్థ దశలో ఉందని కొంత శాతం చివరి దశకు వచ్చిందని పడిపోయిన వరి చేను ధాన్యం రంగు మారిన ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేయాలని జిల్లా అధికారులును, ప్రత్యేక అధికారిని కోరారు. తుఫాన్ నేపథ్యంలో నీట మునిగిన వరి ధాన్యం తేమ శాతం ప్రభుత్వ నిబంధనలు కంటే ఎక్కువ తేమ శాతం ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయాలని శాఖపరమైన ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్ని సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారని తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో ఉన్న జిల్లా ప్రజలు అందరూ ధైర్యంగా ఉండాలని అభ్యర్థించారు.

మనం

29-10-2025, బుధవారం

# రేపటి నుంచి పత్తి కొనుగోలు ప్రారంభం



**శ్రీకాకుళం, మనం ప్రతినిధి :**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోల కేంద్రాలను బుధవారం నుంచి ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అన్నదాత నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలు తక్షణమే పత్తి సేకరణ ప్రారభించాలని అధికారులకు ఆదేశించారు. 25-26 సంవత్సరానికి 4.56 లక్షలు హెక్టర్లలో పత్తి సాగయిందని, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను రైతులుకి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ముందుగా రైతు సేవ కేంద్రాల ద్వారా వివరాలను సీఎం మ్యాప్లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకున్న తర్వాత కిసాన్ యాప్ లో వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలని, దాని ప్రకారం సిసిఐ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు గల ఉత్పత్తిని కొనుగోలు చేస్తారని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని మంత్రి సూచించారు.

# ఎచ్చెర్ల నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన తీర ప్రాంత గ్రామాలలో పర్యటిస్తున్న ఎంపీ కలిశెట్టి

**విజయనగరం, మనం ప్రతినిధి :**

విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు స్థానిక శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వర రావు , నాయకులు, అధికారులతో కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గంలో ముంథా తుఫాన్ నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను, లోతట్టు ప్రాంతాలను పర్యటిస్తూ ప్రభావిత ప్రాంతాలను గుర్తిస్తూ తుఫాన్ పరిస్థితులపై అధికారులతో కలిసి అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించి వర్షం ప్రభావం ఎక్కువ ఉన్నట్లయితే దగ్గరలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని, అక్కడ జీవనోపాధికి తగిన ఏర్పాట్లు చేశారని, అలాగే తుఫాన్ ఈరోజు తీరం దాటి అవకాశం ఉన్నందున వరుస ప్రభావం ఎక్కువగా ఉండి చెట్లు,స్తంభాలు కూలే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఉండాలని అలాగే అధికారులు అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేయాలని అధికారులుకు సూచనలు ఇచ్చారు.



# కచ్చా (మట్టి) గృహాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించండి

- ప్రతి రెండు గంటలకు నివేదికలు అందజేయాలి
- ముంపు ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించండి
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, మనం ప్రతినిధి :**

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో ఎక్కడ ఎంత చిన్న సమస్య అయినా మా దృష్టికి తేవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలో మొంథా తుపానుకు సంబంధించి సంబంధిత అధికారు కారులతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పడుతున్న వర్షలపై జరిగిన నష్టాలపై సమీక్షించారు. అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ముంపు ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ముందస్తు చర్యలను పర్యవేక్షించాలని అందులో కచ్చా (మట్టి) గృహాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలాన్నారు. రహదారులపై చెట్లు, కొమ్మలు విరిగి పడిన తక్షణమే వాటిని తొలగించి అంతరాయం లేకుండా చూడాలన్నారు. రాత్రి వేళల్లో రహదారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్ల అలెర్ట్ చేయాలన్నారు. గ్రామంలో ఏదైనా జరిగితే వెంటనే గుర్తించి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి పని ముందుకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. చెట్లు పడడం ఆపగలిగితే విజయం సాధించినట్లేనని, కావున అటువంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. చెట్లు పడి విద్యుత్ తీగలు తెగిపోయాయన్న సమస్య ఉండరాదని అన్నారు. విస్తృత వర్షాలు కురిసిన సమయంలో విద్యుత్ వినియోగంపై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రయాణాలు



చేయరాదని, ప్రతి రెండు గంటలకి ఒకసారి సమాచారం అందజేయాలనీ జిల్లా కలెక్టర్ ను కోరారు. అంబులెన్సులు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే జనరేటర్లు, డీజిల్, విద్యుత్ స్తంభాలు, ఇసుక బస్తాలు అవసరం అనుకునే ప్రాంతాలకు ముందుగా తరలించాలన్నారు.అలాగే తీసుకున్న చర్యలను వెంటవెంటనే గూగుల్ షీట్లో అప్లోడ్ చేయాలన్నారు. పురాతన, శిదిల భవనాలను గుర్తించి, ఎవరూ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తహసిల్దార్లు వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒక్కరు తప్పు చేసినా అందరికీ చెడ్డ పేరు వస్తుందనే సంగతిని గుర్తెరిగి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. త్రాగునీరు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల మీద అవగాహన కల్పించాలన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆర్. డబ్ల్యూ.ఎస్ చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్న ఆయన అన్ని ట్యాంకులు నీటితో నింపి ఉంచాలని, ఎటువంటి లీకులు లేకుండా చూసుకోవాలన్నారు. వసతి గృహాల్లో, పాఠశాలల్లో వాటర్ ట్యాంక్ నింపుకొని ఉంచాలన్నారు. తుఫాను ప్రభావం తగ్గేవరకు వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు విద్యార్థినిలు బయటకు రాకూడదని సూచించారు. జిల్లాలో ఎటువంటి పశు నష్టం జరగరాదని, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉండాలని చెప్పారు. డ్రైన్స్ అన్ని క్లీన్ గా ఉండాలని, ఎక్కడా ఎటువంటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా పోలీసులు సచివాలయాల్లో అందుబాటులో ఉన్నారన్నారు. మహిళా పోలీసులు పనిచేసే కేంద్రంలో ఉండాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. పాఠశాలకు సెలవులు ప్రకటించారని, వసతి గృహాల్లో పిల్లలు ఉన్నందున పలు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వాగుల వద్దకు వెళ్లి సెల్ఫీస్ తీసుకోవడం, ఫోటోలు తీసుకోవడం నియంత్రించాలన్నారు ఈ టెలికాన్ఫరెన్స్లో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తాసిల్దార్లు ఉన్నారు.

# “మొంథ తుఫాన్ నేపథ్యంలో దొనకాడ గ్రామ ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించిన పోలీసులు”- జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్.,

**అనకాపల్లి (గోలుగొండ), మనం ప్రతినిధి :**

మొంథ తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు జిల్లా పోలీసులు విస్తృతమైన చర్యలు చేపట్టారు. గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని డొంకాడ గ్రామం ప్రధాన రహదారి (తారు రోడ్) నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉండగా, వర్షాల కారణంగా రోడ్డు కనెక్టివిటీ పూర్తిగా తెగిపోయింది. ఈ గ్రామంలో సుమారు 35 కుటుంబాలు (మొత్తం 120 మంది) మట్టితో చేసిన గుడిసెలలో నివసిస్తున్నారు. తుఫాన్, వర్షాల కారణంగా గుడిసెలు దెబ్బతినే అవకాశం ఉండటంతో, గొలుగొండ ఎస్సై పి.రామారావు , గ్రామ రెవెన్యూ అధికారిమరియు సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించి, ప్రజలను నచ్చజెప్పి సమీపంలోని కరకా గ్రామ సైక్లోన్ సెంటర్‌కి సురక్షితంగా తరలించారు. ప్రజల భద్రత కోసం సమయానుకూలంగా చర్యలు తీసుకున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ అభినందించారు. తుఫాన్ సమయంలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, స్థానిక అధికారులు మరియు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన ప్రజలను కోరారు.













## సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

**విశాఖపట్నం, మనం ప్రతినిధి :**

2026-27 విద్యా సంవత్సరానికి 6, 9 తరగతులలో ప్రవేశాల కోసం NTA నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల గడువు అక్టోబర్ 30తో ముగియనుంది. 10- 12 ఏళ్లు (6వ తరగతి), 13-15 ఏళ్లు (9వతరగతి) మధ్య వయస్సు ఉన్న విద్యార్థులు www.aissee.nta.nic.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష జనవరి రెండో వారంలో జరుగుతుంది..




## తుపాన్ దాటికి తీరంలో కెరటాలు ఎగసిపడుతున్నాయి

**శ్రీకాకుళం, మనం ప్రతినిధి :**



శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛా పురం డోంకురు తీరప్రాంతంలో 20అడుగుల మేర సముద్రం ముందుకు వచ్చింది. నిన్న రాత్రి నుండి కురుస్తున్న వర్షా లకు ఇచ్ఛాపురంలో ప్రధాన నదులు పొంగిపొర్లుతున్నాయి. తుపాన్ కారణంగా డోంకురు సముద్రతీర ప్రాంతంలో ఎండబెట్టిన చేపలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. దీంతో తమకు 30లక్షలు మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తలసేమియా బాధితులను ఆదుకుందాం

**శ్రీకాకుళం, మనం ప్రతినిధి :**

తలసేమియాతో బాధపడుతున్న వారికి ఆదుకొనేందుకు మానవతా హృదయంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (బిహెచ్ఆర్‌సి) నేషనల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రభు పిలుపునిచ్చారు. బిహెచ్ఆర్‌సి, జ్యోత్స్న క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభు మాట్లాడుతూ తలసేమియాతో బాధపడుతున్న వారికి నిత్యం రక్తమార్పిడి అవసరం అవుతుందని, బోన్‌మీరే ఇవ్వడం ద్వారానే మనిషి ప్రాణాలు రక్షించవచ్చునన్నారు. నూతన పద్ధతుల్లో బోన్‌మేరేను రక్తం ద్వారా సేకరించే అవకాశం ఉంటుందన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకొనేందుకు స్వేబ్ టెస్ట్‌ల ద్వారా ఉపయోగపడే బోన్‌మేరేను తెలుసుకోవచ్చునన్నారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.విక్టర్‌పాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మనిషి అనారోగ్యానికి గురవుతారనే అపవాదులను ఎవరూ నమ్మవద్దని, తమ కుటుంబ సభ్యులు ఏడాదికి రెండుసార్లు పిల్లల జన్మదిన వేడుకలు సందర్భంగా



రక్తదానం చేస్తూనే ఉన్నామన్నారు. బిహెచ్ఆర్‌సి ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ బిహెచ్ఆర్‌సి ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు పోటీతత్వంతో రాణించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. బిహెచ్ఆర్‌సి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పి.మణిశర్మ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, బ్రెస్ట్‌క్యాన్సర్‌లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బిహెచ్ఆర్‌సి మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సౌజన్య పట్నాయక్ మాట్లాడుతూ తలసేమియా రక్త సంబంధమైన వ్యాధి అని, బోన్‌మేరే ఇవ్వడం ద్వారా మనిషి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ కోసం తాము జీవించడంతో పాటు సమాజం కోసం కూడా పనిచేయాలన్నారు. సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలందించి ఆంధ్రాయూనివర్శిటీ నుంచి పురస్కారం అందుకున్న మణిశర్మను కళాశాల అధ్యాపక బృందం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల వివిధ విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది యమున, ఆర్‌డిఎల్‌పి క్రిస్టియానా, రమ్య, ఉష, మధుప్రియ, కీర్తి, రాజేశ్వరి, లలిత, కుమారి, అమిత, భార్గిశివ, శివప్రభ, బేబిరాణి, ప్రమీలతో పాటు పాలిటెక్నిక్ ఫార్మాశీ విద్యార్థినులు పాల్గొన్నారు.

మనం

29-10-2025, బుధవారం

# “మొంథ తుఫాన్ సందర్భంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పంచితే కఠిన చర్యలు” - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్.



**అనకాపల్లి, మనం ప్రతినిధి :**

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్. గారు తెలిపారు. ప్రస్తుతం మొంథ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజల భద్రత కోసం అనకాపల్లి జిల్లా పోలీసులు మరియు జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, “సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు మరియు వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సమాచారం, రూమర్లు లేదా భయాందోళన కలిగించే పోస్టులు పంచరాదు. అటువంటి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేసిన లేదా ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు. ప్రజలు కేవలం ప్రభుత్వం, వాతావరణ శాఖ మరియు జిల్లా పోలీసు అధికారుల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని, రూమర్లను వ్యాప్తి చేయకుండా సహకరించాలని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. అంతేకాకుండా, ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్. ఈ రోజు అనకాపల్లి పట్టణంలోని ఆర్.ఓ. ఆఫీస్ మరియు గుండాల వద్ద ఉన్న ఎన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి సూచిస్తూ, “జిల్లా పరిధిలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించి, ప్రాణ, ఆస్తి రక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలి” అని ఆదేశించారు. మొంథ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పోలీసు లేదా అత్యవసర సేవలను సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.





# రాత్రి వేళలో సముద్రతీర ప్రాంతాలను పరిశీలించిన నగర మేయర్

**విశాఖపట్నం, మనం ప్రతినిధి :**



బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా బీచ్ రోడ్ లోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆయన జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, మూడవ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అప్పుఘర్ వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం తో పాటు పలుచోట్ల సముద్ర తీర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఎదుర్కొనేందుకు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టేందుకు జీవీఎంసీ బృందాలను ఏర్పాటు చేసామని తెలిపారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో తగు చర్యలు చేపట్టేందుకు 27 జెసిబిలు, 56 టిప్పర్లు, 6 క్రేన్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు జీవీఎంసీ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు ఏదైనా విపత్తు సంభవిస్తే ఎటువంటి భయాందోళనలకు గురికా వద్దని, జీవీఎంసీ యంత్రాంగం 24 గంటలు పర్యటిస్తూ సహాయక చర్యలకు సిద్ధంగా ఉందన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ,అన్ని జోనల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని, అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, జీవీఎంసీ ఏర్పాటుచేసిన ఫోన్ నంబర్లకు గాని ఫోన్ చేయాలని నగర ప్రజలకు సూచించారు. నేడు ,రేపు బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు తమ బోట్లకు లంగర్లు వేసి సురక్షితంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు కింద, హోర్డింగులు వద్ద ఉండరాదని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి నేనున్నానంటూ సీఎంఆర్ఎఫ్ ద్వారా భరోసా ఇస్తున్న కూన రవికుమార్



**శ్రీకాకుళం, మనం ప్రతినిధి :**

శ్రీకాకుళం జిల్లాలో పలు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన చెక్కులను గౌరవ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ శ్రీకాకుళం లో తన ఇంటి వద్ద ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు నాయుడు గారు నిరూపిస్తున్నారని ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సీఎంఆర్ఎఫ్ రూపంలో ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం అనేక కుటుంబాలకు భరోసా ఇస్తోంది” అని తెలిపారు.

**లబ్ధిదారుల వివరాలు**

1. జడ్డు కుమార్ నాయుడు- ఆర్థిక సహాయం 2,60,000/-( కొండములగంబిఎచ్చెర్ల )
2. పైడి కుమార్ సాయి- ఆర్థిక సహాయం 60,000( కేశవరావు పేటబిఎచ్చెర్ల)

వైద్య చికిత్సలు, ప్రమాదాలు, మరియు అత్యవసర అవసరాల కోసం సహాయం పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా సీఎంకి మరియు ఎమ్మెల్యే శ్రీ కూన రవికుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు. పేదల సమస్యలు తెలుసుకొని వారికి ప్రభుత్వం తరపున సహాయం అందించే విషయంలో కూన రవి కుమార్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని లబ్ధిదారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను సందర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

**పెందుర్తి , మనం ప్రతినిధి :**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాల పాలెం గ్రామంలో మోంథా తుఫాను పునరావాస కేంద్రాలను సందర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

అనగా 28.10.2025 తేదీన పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామంలో మోంథా తుఫాన్ పునరావస కేంద్రాన్ని సందర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు ప్రంచకర్ల రమేష్ బాబు తుఫాన్ పునరావాస కేంద్రాంలో మత్స్యకారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ నిత్యం తుఫాన్ పరిస్థితులు మినిట్ టూ మినిట్ మౌనరటింగ్ చేస్తూ అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నారు. తుఫాన్ పునరావాస కేంద్రాలకు విచ్చేసిన ప్రజలకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం రాత్రి భోజనం వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎవరైతే ఇల్లు కోల్పోయిన వారు ఉంటే వాళ్ళు కూడా తుఫాను తగ్గిన అనంతరం ఇంటింటికి వెళ్లి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం తరువాత తుఫాను తీవ్రత పెరిగే అవకాశం ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రజల కోసం సూచన చేశారు. తుఫాను కారణంగా ముత్యాలమ్మ పాలెం సముద్రతీరాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఈ తుఫాను తీవ్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుందని, అదేవిధంగా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి, ఎక్కడ ఆస్తి మరియు ప్రాణనష్టం జరగకుండా చూడడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించి అత్యవసరము అయితే తప్ప దయచేసి బయటకు రాకుండా ఉండాలన్నారు. మధ్యాహ్నం తర్వాత తుఫాను తీవ్రత పెరిగే అవకాశం ఉండడం వలన చెట్లు పడిపోవడం, పిడుగులు పడడం వంటివి జరుగుతాయి కాబట్టి ప్రజలను



బయటకు రావద్దన్నారు. తుఫాను బిల్డింగుల్లో తలదాచుకుంటున్న వారందరికీ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని, భోజన వసతి, అనారోగ్యం పాలవకుండా డాక్టర్లను, కరెంటు సమస్య రాకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేసామన్నారు. పాత గోడలు, కరెంటు స్తంభాల సమీపంలోనూ ఉండవద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు చాలా అప్రమత్తంగా పనిచేస్తున్నారని, ముఖ్యంగా పోలీస్ మరియు విద్యుత్ శాఖ అధికారులు రెవిన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, అన్ని శాఖల అధికారులు ఫోన్ నెంబర్లు పనిచేస్తాయని, ఎక్కడ ఏ ఇబ్బంది కలిగిన వెంటనే వారికి సమాచారం తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీడీవో రమేష్ నాయుడు మండల రెవెన్యూ అధికారి నాగరాజు ,ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి చింతకాయల సుజాత ముత్యాలు , పంచకర్ల ప్రసాద్ రావు ,మాజీ జెడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పరవాడ మండలం పార్టీ అధ్యక్షులు బోద్దపు శ్రీనివాసులు, వియ్యపు చిన్న , ఉపాధ్యక్షు వెన్నెల నరసింహారావు, సర్పంచులు మోటూరు సన్యాసినాయుడు, కన్నూరి వెంకటరమణ, కొండ్రపు శ్రీరామమూర్తి ,జిల్లా కార్యవర్గ సభ్యులు బుగుడి రామ గోవిందరావు ,మాజీ కార్పొరేటర్ డల్లా రామనాయుడు గారు, కేఎన్ఆర్ రాపర్తి కిషోర్ , మోసా రామకృష్ణ ,బంటు సురేష్ , సన్ని బాబు ,అనిల్ , నాగిరెడ్డి చెన్నారావు , పావని గారు, మొదలగు పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకోటమే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గం లో వివిధ వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు పలు వార్డుల్లో కూటమి శ్రేణులతో పర్యటించిన ఎమ్మెల్యే**

**పునరావాస కేంద్రాలను మరియు క్షేత్రస్థాయిలో జరిగే ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే**

**తీర ప్రాంతం తో పాటు తుఫాను ప్రభావిత ప్రాంతాలలో స్వయంగా పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**30, 31 ,35 ,36, 37 ,38, 39 వార్డుల్లో స్థానిక ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే**

**ప్రజల రక్షణే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు కూటమి శ్రేణులకు పిలుపు**

**అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్న ఎమ్మెల్యే**

**జోరు వానలో నియోజకవర్గ పర్యటనపై ఎమ్మెల్యే పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్న ప్రజలు**





దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దక్షిణ నియోజకవర్గం నియోజవర్గ స్థాయిలో ఉన్న పలు వార్డుల్లో పర్యటించారు. ఆయా వార్డులు పర్యటనలో భాగంగా కూటమి శ్రేణులతో , స్థానిక ప్రజలను కలిసి తుఫాను ప్రభావం పై ఆరా తీశారు. అదేవిధంగా పునరావాస కేంద్రాలను మరియు నిరాశ్రయులకు కల్పించే ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలుచోట్ల నీరు నిల్వ ఉండడాన్ని గమనించి, సంబంధిత అధికారులను పిలిపించి, క్లియర్ అయ్యేవిధంగా స్వయంగా పర్యవేక్షించారు. జోనల్ కమిషనర్ శ్రీ మల్లయ్య నాయుడు మరియు ఎమ్మార్వో పాత్రుడు మరి ఇతర అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్నట్లయితే తీసుకోవాల్సిన చర్యలు పై కూడా అధికారులకు వివరించారు. 35వ వార్డు స్టేడియం దగ్గర్లో నీరు నిల్వ ఉండడాన్ని గమనించి వెంటనే క్లియర్ అయ్యేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు. 36వ వార్డులో ఎవెన్ కాలేజ్ కాలేజీ వద్ద గోడ కూలిన నేపథ్యంలో ఆటో పూర్తిగా ధ్వంసమై కుటుంబంతో మాట్లాడి, సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. నావెల్ క్యాంటీన్ వద్ద స్థానిక మత్స్యకారులు కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి సహకారం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని వివరించారు. 39 వ వార్డు 31 వ వార్డు మరి ఇతర వార్డుల్లో ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ తో పాటు వివిధ హోదాలలో ఉన్న టిడిపి, జనసేన ,బిజెపి శ్రేణులు స్థానిక వార్డు సిబ్బంది , జీవీఎంసీ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందితో పాటు విభాగాల అధికారులు పాల్గొన్నారు..

# తుఫాను ప్రభావం నేపథ్యంలో జిల్లా పోలీసుల తక్షణ చర్యలు



**శ్రీకాకుళం, మనం ప్రతినిధి :** బంగాళాఖాతంలో ఏర్పడిన మెంత తుఫాను ప్రభావంతో జిల్లాలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు కూలిపడిన ఘటనలు అక్కడ అక్కడ చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన మందస, బారువ పోలీసులు తక్షణమే స్పందించి చెట్లు,కొమ్మలను తొలగించి రహదారులను శుభ్రం చేస్తూ, ప్రజా రవాణా,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. తుఫాను ప్రభావం పట్ల పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో సందర్శించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు తుఫాను ప్రభావం ఎక్కువ ఉన్న పలు గ్రామాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలోని పోలీసు అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయిలో సందర్శన చేసి గ్రామస్తులను అప్రమత్తం చర్యలు కొనసాగిస్తున్నారు. వర్షాల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పహారా బృందాలను మోహరించి, అత్యవసర సేవల విభాగాలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపడుతున్నారు. తుఫాను తీరం దాటే సమయంలో అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందన ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని, పునరావాస కేంద్రాల్లో ఉండాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్-112 కు లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని జిల్లా పోలీసు అధికారులు సూచించారు.

# స్ట్రోక్ సర్వైవర్స్ ఆశకు చిహ్నంగా మెడికవర్ ఆసుపత్రి




**మద్దిలపాలెం, మనంప్రతినిధి :** ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా తమ జీవితాలను తిరిగి పొందడానికి అద్భుత మైన పోరాటాలు చేసిన స్ట్రోక్ సర్వైవర్స్ ను గౌరవిస్తూ వారి ఆశకు తమ ఆసుపత్రి చిహ్నంగా నిలిచిందని మెడికవర్ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సత్యారావు పేర్కొన్నారు. 2025 సంవత్సరపు ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం యొక్క థీమ్ ప్రతి నిమిషం లెక్కించబడు తుందని అన్నారు. ఇది స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం మరియు అత్యవసర వైద్య సహాయం కోరేందుకు త్వరగా చర్య తీసుకోవడం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుం దన్నారు. ఈ థీమ్ ఎఫ్.ఎ.ఎస్.టిని బలోపేతం చేస్తుందన్నారు. ఇది ముఖం వాలిపోవడం, చేయి బలహీనత, మాట్లాడటంలో ఇబ్బంది, సహాయం కోసం పిలవాల్సిన సమయం అనే సంక్షిప్తీకరణ అన్నారు. ఇది స్ట్రోక్ తీవ్రతను తగ్గించడానికి మరియు రోగి కోలుకునే ఫలితాలను మెరుగు పరచడానికి అత్యవసర చికిత్స అవసరాన్ని ప్రోత్సహిస్తుం దన్నారు. మరియదాసు అనే వ్యక్తి తీవ్రమైన స్ట్రోక్ కారణంగా పాక్షిక పక్షవాతం వచ్చిన ఆయన, మెడికవర్ యొక్క వేగవంతమైన స్ట్రోక్ ప్రతిస్పందన మరియు నిరంతర పునరావాస చికిత్సల ఫలితంగా ఇప్పుడు ఎవరి సహాయం లేకుండా నడుస్తున్నారన్నారు. అలాగే ఇంకో వ్యక్తి ఆర్. వెంకటేష్ స్ట్రోక్ కారణంగా క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు సకాలంలో తాము చేసిన వైద్యం క్రమబద్ధమైన పునరావాసంతో తిరిగి తన ఉద్యోగ జీవితాన్ని కొనసాగిస్తున్నార న్నారు. సమయమే మెదడు కాబట్టి మొదటి గంటలో చర్య తీసుకోవడం వల్ల వారి ప్రాణాన్ని కాపాడి, శాశ్వత వైకల్యాన్ని నివారించగలమన్నారు. తమ ఆసుపత్రిలో 2 సిద్ధంగా ఉన్న నిపుణుల బృందం వేగవంతమైన నిర్ధారణ, చికిత్స మరియు పునరావాసాన్ని అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ టి.సురేష్, డాక్టర్ కే సురేష్, డాక్టర్ దలై, డా. వినయ్ భూషణ్, డాక్టర్ పవన్, డాక్టర్ అనిల్ దేవర తదితరులు మాట్లాడుతూ, విశాఖపట్నం సహా తీరప్రాంత ఆంధ్రలో స్ట్రోక్ ఘటనలు పెరుగుతున్నాయన్నారు. దీనికి రక్తపోటు, మధుమేహం, ధూమపానం, మద్యపానం తదితర మైనవి ప్రధాన కారణాల న్నారు. తమ ఆసుపత్రిలో స్ట్రోక్ రోగులకు న్యూరాలజీ, న్యూరోఇంటర్వెన్షన్, న్యూరోసర్జరీ, ఫిజియోథెరపీ, తదనంతర రిహాబిలిటేషన్ తదితర సమగ్ర స్ట్రోక్ సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# తుఫాన్ ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కొందాం

## రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి




**పార్వతీపురం, మనం ప్రతినిధి:** జిల్లా యంత్రాంగం, ప్రజలు, మీడియా సహకారంతో సమష్టిగా మొంథా తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొందామని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి తుఫాన్ ముందస్తు చర్యలపై మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు, ప్రత్యేక బృందాలు అప్రమత్తమై ముమ్మరమైన సహాయక చర్యలు చేపట్టి, కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. ప్రజలు భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రత్యేక అధికారి,కలెక్టర్, ఎస్పీ,జేసీ వంటి ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని అన్నారు.

సోమవారం నుంచే పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందని అన్నారు. చిన్నపిల్లల రక్షణ దృష్ట్యా అంగన్వాడీలకు ఈ నెల 30వ తేదీ వరకు సెలవులు ఇవ్వబడ్డాయని చెప్పారు. అనుకోని సంఘటనలను ఎదుర్కొనేందుకు వీలుగా ప్రతి గ్రామంలో మాక్ డ్రిల్స్ ఏర్పాటు చేశారని, జిల్లా, డివిజనల్, మండల స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూములను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇక్కడ ఎంఆర్ఓ,ఎంపీడీఓ, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, పోలీస్ శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారని అన్నారు.

అత్యవసర సమాచారం కోసం ప్రజలు 1912కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. పోలీస్, ఫైర్ అవసరాల కోసం 100 లేదా 101 నంబర్లను సంప్రదించాలని కోరారు. కొండ చర్యలు విరిగిపడే ప్రమాదం ఉన్న పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు జిల్లాల ప్రజలు, హిల్ టాప్ ఏరియాలో ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నీట మునిగే ప్రాంతాల ప్రజలు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాలని అన్నారు. రైతులు పొలాలకు, మత్స్యకారులు, గిరిజన మత్స్యకారులు ఎవరూ కూడా వేటకు వెళ్లొద్దని రెండు రోజుల ముందు నుంచే కోరుతున్నట్లు చెప్పారు. అందరూ కలిసికట్టుగా కృషి చేసి, ఈ తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొందామని అధికారులకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి నారాయణ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్‌తో విజయ మెడికల్స్ భాగస్వామ్యం

**మద్దిలపాలెం, మనం ప్రతినిధి :** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డయా గ్నోస్టిక్స్‌లో ఒకటైన న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్, వైజాగ్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన విజయ మెడికల్ సెంటర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం చేసుకోవటం ద్వారా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించిం దని, ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రాల్లో న్యూబెర్గ్ యొక్క కార్య కలాపాలను విస్తృతం చేయటంతో పాటు, న్యూబెర్గ్ యొక్క ప్రపంచ నైపుణ్యాన్ని మరియు విజయ మెడికల్స్ యొక్క 40 సంవత్సరాల విశ్వసనీయ ప్రాంతీయ వారసత్వాన్ని మిళితం చేస్తోందని ఈ సందర్భంగా న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ కే వేలు, విజయ మెడికల్ సెంటర్ డైరెక్టర్, రేడియాలజీ చీఫ్ డాక్టర్ సుమన్ కలగర తెలి పారు. పాథాలజీ, రేడియాలజీ మరియు నివారణ ఆరోగ్య సేవలను విస్తృత శ్రేణిలో వేగవంతమైన, మరింత ఖచ్చితమైన, నమ్మదగిన ఫలితాల నుండి రోగులు ప్రయోజనం పొందేలా ఈ ఏకీకరణ పని చేస్తుందన్నారు. విజయ మెడికల్ సెంటర్‌ను 1985లో నలుగురు దేశీయ వైద్యుల ఆధ్వర్యంలో ప్రారంభించామ న్నారు. వైజాగ్‌లోని హెల్త్ సిటీలో 1,50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన కార్యాలయం కలిగిన విజయ మెడికల్ సెంటర్, భారతదేశంలో అతి పెద్ద స్వతంత్ర ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్ సౌకర్య మని చెప్పారు. ఈ కేంద్రం విస్తృత శ్రేణిలో పాథాలజీ, రేడియాలజీ, మాలిక్యులర్ ఇమేజింగ్ మరియు ప్రివెంటివ్ వెల్‌నెస్ సేవలను ఒకే చోట అందిస్తుం దన్నారు. ఈ నూతన ఒప్పందం ప్రకారం తమ సేవ లను మరింత విస్తృతం చేస్తూ, పునరుత్పత్తి, వారసత్వ జన్యుశాస్త్రం, ఆంకాలజీ, పాథాలజీ, ట్రాన్స్‌ప్లాంట్, ఇమ్యునాలజీ, జినోమిక్స్, ప్రోటీమిక్స్ మరియు రిటైల్ హెల్త్ చెకప్‌లతో సహా అధునాతన మాలిక్యులర్ మరియు జెనెటిక్ టెస్టింగ్ సామర్థ్యాలను న్యూబెర్గ్ పరిచయం చేయనుందన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లోని 8 నగరాల్లో 18 ప్రదేశాలలో విజయ డయాగ్నస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహిస్తోందన్నారు. విశాఖపట్నంలో 10 ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్స్ కేంద్రాలను విజయ కలిగి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని 10 నగరాల్లో, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజామా బాద్, విజయవాడ, నరసరావుపేట, భీమవరం, నెల్లూరు మరియు గుంటూరులలో, పాథాలజీ సేకరణ కేంద్రాలతో పాటు ఏపీ & తెలంగాణ అంతటా పాథాలజీ లేబరేటరీలను న్యూబెర్గ్ కలిగి ఉందని, ఈ నగరాల్లో ఈ రెండు సంస్థలూ నిర్వహిస్తోన్న కార్యక లాపాలు రాబోయే 60 రోజుల్లో విజయ మెడికల్ సెంటర్ బ్రాండ్ పేరిట విలీనం చేయబడతాయన్నారు. ఈ భాగస్వామ్యం రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని 59 జిల్లాల్లో ప్రత్యక్ష డయాగ్నోస్టిక్స్ కార్యకలా పాలను నిర్వహించాలని యోచిస్తోందన్నారు. భారతదేశంలోని అత్యంత విశ్వస నీయ డయా గ్నోస్టిక్ నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని సృష్టిం చడం, అన్ని రాష్ట్రాలు, పట్టణాలలో విస్తరించడం అనే న్యూబెర్గ్ ప్రయాణంలో ఈ భాగస్వామ్యం ఒక కీలక మైలు రాయని, న్యూబెర్గ్ యొక్క అత్యాధునిక ప్రపంచ సాంకేతికత, ఏఐ ఆధారిత ఐటి కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్‌లోని విజయ యొక్క బలమైన స్థానిక వారసత్వంతో మిళితం చేయటం ద్వారా, ఈ ప్రాంతం యొక్క డయాగ్నోస్టిక్ వాతావరణాన్ని పునర్నిర్వచిం చాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ ప్రతినిధులు సందీప్ షా, శ్రీ గణేశన్, కావ్య, విజయ మెడికల్ సెంటర్ డైరెక్టర్లు డాక్టర్ సుమన్ కలగర, డాక్టర్ మదన్ కలగర, డాక్టర్ సూర్యనారాయణ కొప్పాక, మరియు డాక్టర్ సత్యనారాయణ ఎం.టి.వి.వి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే ప్రధమ కర్తవ్యం : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక సిటీ, మనం ప్రతినిధి :** మొంథా తుఫాన్ ముంచుకోస్తున్న తరుణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాకలో గల లోతట్టు పలు ప్రాంతాలు, యారాడ తీర ప్రాంతంలో మరియు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి బాధితులను పరామర్శించారు. పరిశీలించిన ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకొని, స్థానికంగా ఉన్న ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. అలాగే అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముందుగా గాజువాక జోనల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు మెంథా తుఫాను ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ..తుఫాన్ ఉగ్రరూపం దాల్చబోతున్నందున, రాబోయే 24 గంటలు అత్యంత కీలకమైనవిగా మారాయని. తీరప్రాంతాల్లో బలమైన గాలులు, భారీ వర్షాలు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, అవసరం లేని బయటకు వెళ్లడాన్ని నివారించాలని కోరారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధికారులు నాయకులు ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి, గాజువాక జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, సౌత్ ఏసిపి శ్రీనివాస్, న్యూపోర్టు సీఐ కామేశ్వరరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు కూలిన చెట్లు



**మధురవాడ, మనం ప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో మధురవాడ ప్రాంతాన్ని సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం అతలాకుతలం చేసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రజలు, భయభ్రాంతులకు గురయ్యారు. వాంబే కాలనీలో భవనాలు నానడంతో స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయి. మధురవాడ, పీ.ఎం.పాలెం, కొమ్మాది, పరదేశిపాలెం, ఐటీ సెజ్, ఎండాడ తదితర ప్రాంతాలలో ప్రధాన కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు ప్రాంతాలలో ముంపు ప్రభావం తీవ్రంగా ఉంది. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో, శారదనగర్, అయ్యప్పనగర్, సాయిరాంకాలనీ, స్వయంకృషినగర్ వంటి ప్రాంతాల వారిని అధికారులు తక్షణమే అప్రమత్తం చేశారు. అధికారులు మారికవలసలోని కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవసరమైతే ఎటువంటి ఆలస్యం చేయకుండా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించారు.

## ..12 గంటల కీలకం

**(మొదటిపేజీ తరువాయి)** అత్యవసరమైతే హెల్ప్ లైన్ 0891-2590100, 96669 09192, 180042 500009 నంబర్లను సంప్రదిం చాలని సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా బుధవారం కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించామని కలెక్టర్ పేర్కొన్నారు.

**సరదాలకు ఇది సమయం కాదు.. ఎవరూ బయటకు రావొద్దు**

కొంతమంది బీచ్‌లో సెల్ఫీలు తీసుకోవటం కనిపించిందని, దయచేసి అలా ఎవరూ చేయొద్దని, సరదాలకు ఇది సమయం కాదని ఎంపీ శ్రీభరత్ హితవు పలికారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. అధికార యంత్రాంగం బాగా పని చేసిందని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించానని, అధికారులు, సిబ్బంది పక్కా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఫర్వాలేదు కానీ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని, కావున ప్రజలు సమాచారం కోసం ఫోన్లను ఛార్జింగ్ పెట్టుకోవాలని సూచించారు. 11 ఏళ్ల క్రితం హుద్ హుద్ చేసిన నష్టం గురించి మనందరికీ తెలుసు.. ఇప్పుడు అలాంటి నష్టం వాటిల్లకూడదని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను. కాకినాడ, కోనసీమ ప్రజలకు ఏమీ కాకూడదని, ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదని భగవంతున్ని వేడుకుంటున్నానని ఎంపీ భరత్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో, జిల్లాల్లో అనుభవం కలిగిన నేతలు, అధికారులు ఉన్నారని, అనుకోని రీతిలో ఏమైనా జరిగినా తక్షణమే పునరుద్దరించే శక్తి వారికుందని ధీమా వ్యక్తం చేశారు.

## .. సందర్శించిన కలెక్టర్

**(మొదటిపేజీ తరువాయి)** విభాగాల వారీగా మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులపై, చేపట్టవలసిన చర్యలపై జోనల్ కమిషనర్లకు ఫీల్డ్‌లో ఉన్న ఉద్యోగులుకు, సిబ్బందికి, సచివాలయ కార్యదర్శులకు సూచనలను అందిస్తూ వస్తున్న సమస్యలపై వారికి పరిష్కార మార్గాలను తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్‌కు కమిషనర్ వివరించారు. అర్ధ రాత్రి ఏ సమయంలో అయినా విశాఖ నగరానికి తుఫాను ప్రభావితం ఉండవచ్చునని అధికారులందరూ నిశితంగా పరిశీలిస్తూ, జోనల్ కంట్రోల్ రూమ్‌లను, సచివాలయాలలో ఉద్యోగులు, అధికారులు, సచివాలయం కార్యదర్శులు సంసిద్ధంగా అప్రమత్తతో ఉండి ప్రజలకు అందించవలసిన సహాయ సహకారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉన్నత అధికారులు నిరంతర పరిశీలన చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు కలెక్టర్ సూచించారు.

# భక్తుల రక్షణపై ప్రత్యేక పర్యవేక్షణ



**సింహాచలం, మనం ప్రతినిధి :** మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో భక్తుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సింహాచలం దేవస్థానం అన్ని విభాగాలు అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎన్. సుజాత స్వయంగా కొండపైన, కొండ దిగువన ఉన్న అన్ని విభాగాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులు, సిబ్బందికి తుఫాన్ ప్రభావం దృష్ట్యా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సమగ్రమైన సూచనలు చేశారు. భక్తుల సురక్షణే దేవస్థానం ప్రధాన ధ్యేయం. తుఫాను సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఈఓ పేర్కొన్నారు. ఘాట్ రోడ్లలో వాహన రాకపోకలపై ప్రత్యేక పర్యవేక్షణ, వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను వెంటనే శుభ్రపరచడం, విద్యుత్ స్తంభాలు, తీగల భద్రత తనిఖీ చేయడం, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆలయ భవనాలు, గోపురాలు, ప్రాకారాలు, అన్నదానం శాల, ప్రసాదం కౌంటర్లు, త్రాగునీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచడం, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిరంతర పర్యవేక్షించాలన్నారు. చెట్లు విరిగిపడే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి, ప్రమాదకరమైన కొమ్మలు తొలగించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. 'తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు దేవస్థానం అధికారులు సూచించిన మార్గదర్శకాలను పాటించి, సహకరించాలని ఈఓ ఎన్. సుజాత భక్తులను ఉద్దేశించి విజ్ఞప్తి చేశారు.

# పెద్దిపాలెం హైవే మరమత్తులను పరిశీలించిన సీపీ



**మధురవాడ, మనం ప్రతినిధి :** తుఫాను కారణంగా ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధిలో పెద్దిపాలెం వద్ద హైవే పై నీరు నిలవడం వలన వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చేపట్టిన మరమ్మత్తు పనులను పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్వయంగా పర్యవేక్షించారు. సంబంధిత నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి, అక్కడి పోలీసు అధికారులకు తగు అదేశాలు జారీ చేశారు,

అనంతరం ఆనందపురం కొండపై గల పోలీసు కమ్యూనికేషన్ రిపీటర్‌ను ఒకటిన్నర కిలోమీటర్లు కాలినడకన చేరుకొని అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

మొబైల్ నెట్ వర్క్ పని చేయని యెడల తగు పవర్ బ్యాక్అప్ ఉన్నదీ లేనిదీ గమనించారు, తుఫాను నేపథ్యంలో కమ్యూనికేషన్‌కు ఎటువంటి అంతరాయం కలుగ కుండా ఉండేటట్లు అవసరమగు చర్యలపై సిబ్బందికి అదేశాలు ఇచ్చారు, అనంతరం ఆనందపురం పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను పరిశీలించారు, స్టేషన్ పరిసరాలను గమనించి, పలు సూచనలను జారీ చేశారు.